హైమవతి కళ్ళు ఎర్రగా ఉన్నాయి. బుట్టి రేగిఉంది.

కృష్ణమూర్తి వంక పరుషంగా చూసింది.

"చెప్పండి. మీరు బాబుని ఎక్కడ ఉంచారు? వాడిని ఎందుకు తీసుకురారు? మీకు నా బాధ అర్థం కావటం లేదా?"

"నీకేకాదు నాకుమాత్రం బాబుని తీసుకు వచ్చెయ్యా అని ఉండదా? ఒకటి రెండు నెలల్లో తీసుకువస్తానన్నాడు మార్యం. భాగిణి వాడిని విడిచి ఉండలేనంటున్నది. ఏం చెయ్యను? ఐలవంతాన వాళ్ళ మాటని కాదని బాబుని తీసుకురాలేకపోయాను. ఎప్పటికైనా ఇక్కడికి రావలసినవాడే కదా?"

హైమవతికి కన్నీళ్ళు వచ్చాయి.

"మీరు నన్ను మోసంచేస్తున్నారు" అని గొణిగింది. కృష్ణమూర్తి తల వంచుకున్నాడు. బుట్టు విప్పుకోవటంలో మునిగిపోయాడు.

"ఇవాళే అమెరికానుంచి భాగిణి రాసిన ఉత్తరం అందింది. మీరూ చూస్తారా?" డ్రాయర్లోనించి ఉత్తరం తీసి అతనికి అందించింది హైమవతి.

కృష్ణమూర్తి ఉలిక్కిపడ్డాడు.

ఉత్తరం చదువుకుని అవతల పెట్టాడు.

"ఇప్పటికయినా నిజం చెప్పండి. మీరు ఎందుకు ఈ నాటకం ఆడుతున్నారు? కన్నబిడ్డమీద తల్లికి ఉండే మమత మీకర్థంకాదా? బాబుని ఎవరి దగ్గిర ఉంచారు? వాడు నాకు వెంటనే కావాలి. భగవంతుడా! నేనేం పాపంచేశానని నాకీ శిక్ష?"

కృష్ణమూర్తి మాట్లాడలేదు.

"మీ కాళ్ళు పట్టుకుంటాను. నా బాబుని వెంటనే ఇక్కడికి తీసుకువచ్చెయ్యండి మీ రెందుకు నా దగ్గిర

6 నెలలవరకు ఉచిత బహుమతి

స్త్రీల సౌందర్యము కాశ్మీర్ ఆర్టు చీరెలు ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్సు, రంగులలో సీజనుకు తాజాగావచ్చినవి. పెద్ద సైజు. మావద్దమాత్రమేఉన్నవి. మెటీలక్స్ చీరె 1 రు. 11/-లు, 2 చీరెలు రు. 20/—లు, 3 చీరెలు రు. 28/—లు, 4 చీరెలు రు. 36/—లు, రెండులేక ఎక్కువచీరెలు ఆర్డరిచ్చినవారికి ఒక బొజుముక్క ఉచితం. ఆర్డరు పోస్టుపార్సెలుద్వారా పంపబడును.

ARVIND AGENCIES (AP-22)
Post Box 1408, Delhi-6.

అశోక

ఆంగ్లేయబోధిని

పిల్లలకు, పెద్దలకు ఉపయోగకరము. అక్షరాభ్యాసము రానివారు కూడా మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాలబాలికలకు చాలా సహాయపడును. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు ఉచ్చారణ పలుకురీతి తెలుగులో వ్రాయబడియున్నది. దీనిలో ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు వ్యాసములు, ఉత్తరములు వ్రాయుట, సామెతలు, కథలు మున్నగు విషయములు చక్కగా సులభ శైలిలో యున్నవి. సుమారు 600 పేజీలు గల పుస్తకము వెల: రూ. 6—00.

బాలసరస్వతీ బుక్ డిపో, మద్రాసు—1.

SWASTIK



మానవ జీవితం ఎన్ని మలుపులు తిరుగుతుందో మనిషికే అర్థంకాదు. తను సాధించే జీవనగతిని అర్థంచేసుకునే సరికే గడువు తీరిపోతుంది. అదే జగన్నాటకానికి విధాతయిచ్చే వ్యాఖ్య. అది వ్యాఖ్యే అయినా అర్థంచేసుకోవడం మనిషికి అసాధ్యం.

దాస్తున్నారు? వాడు రాగిణి దగ్గిరలేడు. వాళ్ళు అమెరికా వెళ్ళి నాలుగు నెలలయింది. ఈలోగానే వాళ్ళ దగ్గిరికి రెండుసార్లు బాబుని తీసుకురావటానికి వెళ్ళినట్టు నాటకమాడారు. ఏమిటిదంతా?"

"హైమా! బాబు కులాసాగానే ఉన్నాడు. వాడిని మీనాన్న దగ్గిర ఉంచాను." అని తలవంచుకున్నాడు కృష్ణమూర్తి.

హైమ పెదిమలు రోషంతో వంకరలు తిరిగాయి. ముక్కుపుటాలు ఎర్రగా అయి అదిరిపడ్డాయి.

"ఎవరి నాన్న? నాకు నాన్నలేడు. అమ్మలేదు. ఎవరూ లేరు. ఎవరితోనూ సంబంధంలేదు. మీరు ఎందుకీపని చేశారు." అని కోపంతో ఊగిపోతూ అంది. కృష్ణమూర్తి సమాధానం చెప్పలేదు.

వెంటనే తన గదిలోనికి వెళ్ళి పక్కమీద పడుకుని వెక్కివెక్కి ఏడ్చింది హైమవతి.

అమ్మ చచ్చిపోయిన తరవాత నాన్న తనకి పరాయి వాడయిపోయాడు. అమ్మతోనే అన్నీ తీరిపోయాయి తనకి.

ఎవరెంత చెప్పినా వినకుండా నాన్న తిరిగి ఆ వయస్సులో రెండోపెళ్ళి చేసుకున్నాడు. అందుకేకాబోలు "నాన్నా, ఇంకా ఎవరున్నారు? నువ్వూ వచ్చి మాతో ఉండు" అని హైమవతి ఎంత బలవంతంచేసినా ఆయన వినలేదు.

ఈ వయస్సులో ఆయనకి తిరిగి ఈ సరదా తిరిగి కావలసి వచ్చిందా? ఏమిచెప్పినా ఎంత చెప్పినా విని ఊరుకున్నాడు నాన్న. అంతావిని జాలిగా హైమవతిని చూశాడు.

"కనీసం అమ్మకోసమయినా నువ్వు ఈ పని చెయ్యకూడదు నాన్నా" అంది హైమవతి. సరేనన్నట్టు తలాడించాడు, అప్పుడు.

కాని తరవాత తను కావాలనుకున్న పని చేశాడు. హైమవతికి దుఃఖం వచ్చింది. అంతవరకూ ఆయన మీద ఉన్న పూజ్యభావం మాయమయింది.

"సరేనాన్నా!

నువ్వు కావాలనుకున్న పనిని నువ్వు చేశావు. అందులో నీ సౌకర్యమే ప్రధానంగా చూసుకున్నావుగాని నా బాధని కించిత్తూ గుర్తించలేదు. అమ్మని మరిచిపోయావు. ఆమె స్మృతులు తుడిచివేసుకున్నావు. ఆమెతోపాటు నన్నూ దూరం చేసుకున్నావు. ఈ వయస్సులో నీ సరదాలే నీకు ముఖ్యమయినాయి. ఆ విషయమయి మీ అల్లుడు ముందు నేను తలవంచుకోవలసి వచ్చిందని నీ కెలా అర్థమవుతుంది?

అందుకే బాధాకరమయినా, నేను ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. ఇకనించీ నీకు కూతురు లేదు అనుకో. నేనూ అట్లాగే నా మనస్సుని చంపుకుని జీవచ్ఛవంలా బ్రతుకుతాను. కాని పైనుంచి ఇదంతా చూస్తూ ఉన్న అమ్మ మాత్రం ఎంతో బాధపడుతుందని నీకూ తెలియదని నే నెలా అనుకోను?

పోనీలే నాన్నా! నువ్వు సుఖంగా ఉంటే అదేచాలు" అంటూ ఉత్తరం రాసింది హైమవతి. అదే తండ్రికి హైమవతి రాసిన ఆఖరి ఉత్తరం.

ఆ తరవాత తండ్రిదగ్గిరనించి హైమవతికి చాలా ఉత్తరాలు వచ్చాయి. కాని వాటిని చూడకుండానే చింపి అవతల పారవేసింది హైమ. అమ్మ పోయి సంవత్సరమయినా తిరగలేదు. అంతలోనే ఈపనిచేశాడు నాన్న. అట్లాచేసి తనకి శాశ్వతంగా దూరమయ్యాడు.

ఆరునెలల క్రితం హైమవతికి తీవ్రంగా జబ్బు చేసింది.

నాలుగేళ్ల బాబుకి అలనా పాలనా లేకుండాపోయింది. హైమవతిని హాస్పిటల్‌లో చేర్చాడు కృష్ణమూర్తి. బాబుని ఎవరయినా స్నేహితుల దగ్గిర కొన్నాళ్ళపాటు ఉంచాలని అనుకుంది హైమవతి. ఆ తరవాత బాబుని రాగిణి దగ్గిర ఉంచి వచ్చానని చెప్పాడు కృష్ణమూర్తి. రాగిణి హైమకి స్నేహితురాలు. ఆమెభర్త ఏదో ఎంబసీలో ఉద్యోగం చేస్తున్నాడు.

తృప్తిగా నిట్టూర్చింది హైమ.

హైమవతికి ఆపరేషన్ చేశారు. కోలుకుని బయటపడేటప్పటికి నాలుగు నెలలు పట్టింది.

ఆ రోజులలోనే ఒకనాడు కృష్ణమూర్తి హైమకి చెప్పాడు.

"నువ్వు హాస్పిటల్‌లో ఉన్నావని మీనాన్నకి తెలిసిందట! నిన్ను చూడటానికి మీ అమ్మా నాన్నా వచ్చారు" అని.

హైమవతి భర్తని కఠోరంగా చూసింది.

"నా కెవరూ లేరు. నన్నెవరూ చూడనవసరంలేదు. దయచేసి వాళ్లని నా కళ్ళబడకుండా చూడండి" అంది.

"హైమా! ఎందుకు నీకు అంతకోపం? ఎంత లేదన్నా కన్న తండ్రికదా! ఆనిడకూడా ఎంతోమంచిది. నీ ఆరోగ్యం గురించి ఎంతో ఆదుర్దా పడుతున్నది. మీనాన్న కన్నీళ్ళ పర్యంతం అవుతున్నాడు. ఒక సంగతి చెబుతాను వింటావా?" అన్నాడు కృష్ణమూర్తి.

"చెప్పండి."

"మీ నాన్న కేవలం వృద్ధాప్యంలో తోడుకోసం మాత్రమే ఆమెని పెళ్ళిచేసుకున్నారు. వాళ్ళిద్దరూ నీకోసం ప్రాణాలయినా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్ళని నువ్వు అర్థం చేసుకున్నావేమోనని నా అనుమానం."

హైమ రోషంగా చూసింది.

"నేను ఎవర్నీ అపార్థం చేసుకోలేదు. అసలు అపార్థంచేసుకోవటానికి నాకు మీరు తప్ప మరెవరూ లేరు" అంది.

"అట్లా అనకూడదు హైమా! ఆయన నీ తండ్రి. ఆయన్ని అంత త్వరగా మరిచిపోవడం, కావాలని

కుమారి

వి. ప్రమీలాకుమారి

దూరంచేసుకోవడం నీకు తగదు" అన్నాడు కృష్ణమూర్తి.

హైమవతి మాట్లాడలేదు.

"మీనాన్న నీకు ఎన్నో ఉత్తరాలు రాశారట! వాటిని నువ్వు చదివేవా? నువ్వు ఒబాబు రాయలేదని ఆయన కళ్లనీళ్ల పర్యంతం అయిపోయారు. సంగతంతా నాకిప్పుడు అవగత మయింది."

హేమ ఉడుపంగా ఏడ్చి గొంతుతో అంది.

"ఏమిటి మీకు అర్థమయింది? నేను ఎవరికీ సమాధానాలు రాయనుగాక రాయను! ఆ విషయంలో మీరూ ఏమీ కలుగజేసుకోవద్దు. దయచేసి నా మాట వినండి."

కృష్ణమూర్తి ఆశ్చర్యంగా చూశాడు.

"నేను ఒక విషయం చెబుతాను. అది వింటే నీకు ఇంత రోషం కలగదు. వింటున్నావా?" అన్నాడు.

"నాకు ఎవరూ ఏమీ చెప్పనవసరంలేదు" ధృఢంగా అంది హైమవతి.

"పిచ్చిదానా! ఆవేశం తగ్గించుకో. నేను ఇప్పుడే వెళ్లి వాళ్లని తీసుకువస్తాను. ఆ విషయమంతా ఏకు తరవాత చెబుతానులే. కనీసం ఆరేడని వలకరించు. పోనీ నటనఅయినా చెయ్యి" అని కృష్ణమూర్తి లేవబోయాడు.

హైమవతి అతని కళ్లలోకి తీక్ష్ణంగా చూసింది.

"నేను బ్రతికి ఉండటం మీకు ఇష్టంలేదంటే చెప్పండి. అదే మీ ఇష్టమయితే వెళ్లి వాళ్లని తీసుకురండి. నేను ఇప్పుడే కిటికీలోనుంచి దూకి చచ్చిపోతాను" అంది రోషంగా.

కృష్ణమూర్తి దీర్ఘంగా నిట్టూర్చాడు.

"సరే. నీ ఇష్టం హైమా! కాని ఆ సాహసంచేసి నాకు అన్యాయం చెయ్యకు. నువ్వు ఇంకా ఏమను మళ్లీ ఎప్పుడు అర్థంచేసుకుంటావు?" అని లేచి అవతలికి వెళ్లిపోయాడు.

కాసేపటికి గుమ్మందగ్గిర అడుగుల చప్పుడయింది. ఆ పద ధ్వని హైమ గుర్తించగలిగింది. గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

"తల్లీ! నామీద నీకు అంత విరక్తి ఎందుకు కలిగింది? నా ఉత్తరాలయినా నీ మనసుని కరిగించలేక పోయాయా? నా తప్పుని నువ్వు మన్నించలేక పోయావా? నీ తండ్రి చచ్చిపోయాడనే అనుకున్నావా, తల్లీ! కాని నేను ఆ బంధాన్ని ఎట్లా తెంపుకోను? నీ ఇష్టప్రకారమే నిన్నుచూడకుండానే వెళ్లిపోతున్నాను తల్లీ! ఏనాటికయినా నీ మనసు కరిగితే అంతేచాలు."

తండ్రి కంఠంలోని గద్గదస్వరం హైమ విన్నది. హృదయం బాధతో మెలితిరిగిపోగా కన్నీళ్లు మొహాన్న తడిపేశాయి.

అట్లా ఆ బంధం తెగిపోయింది.

కావాలనే విరక్తితో, అసహ్యంతో ఆయన్ని దూరం చేసుకుంది తను. మనస్సుని రాయిచేసుకుని అనుబంధాన్ని తీసివేసింది.

తల్లి ఫోటోముందు నిలబడి ఆమెకి జరిగిన అన్యాయానికి విలపించింది హైమవతి.

అవును ఆయన స్వార్థపరుడు. తనకి కావలసిన దానికోసం దేనినీ లెక్కచెయ్యలేదు. తనతో ఉండి అన్ని సంవత్సరాలు సుఖ సంతోషాలనిచ్చి కాపరంచేసిన భార్యని, అలా రుసుర్రుగా చూసుకుని పెద్దతోర కూతుర్ని నిర్దక్ష్యం చేశాడాయన. తన దారిని తను నడిచాడు. ఆ ఎయస్సులో మరొక మనిషిని చేర దీశాడు. మనస్సులో ఎంత బాధుడిగా విరక్తి పెంచుకుని తిరుగుతుంది హైమవతి. అందుకే ఆనాడు హాస్పిటల్లో వాళ్లని చూడటానికి గట్టిగా నిరాకరించింది. కావాలనే వాళ్లని దూరంగా ఉంచింది హైమవతి.

కాని,

కృష్ణమూర్తి అట్లా ఎందుకు చెయ్యాలి?

బాబుని వాళ్లదగ్గిర ఎందుకు ఉంచాలి? ఏవో సాకులు చెప్పి ఇన్నాళ్లూ బాబుని దూరంగా ఎందుకు ఉంచాలి? ఆయన ఏమి మనిషి? తన బాధ వాళ్లకి అర్థంకాదా? కృష్ణమూర్తి తనని అట్లా ఎందుకు మోసంచెయ్యాలి?

ఇన్నాళ్లకి రాగిణి ఉత్తరం వచ్చాకగాని ఆ సంగతి బయటపడలేదు. బాబుని రాగిణిదగ్గిర ఉంచి వచ్చానని చెప్పాక వాళ్లకి మద్రాసు బదిలీ అయిందని ఒక రోజు కృష్ణమూర్తి చెప్పాడు. 'టెలిగ్రాఫిక్ అర్జెంట్'రావటం వల్ల హడావిడిగా వెళ్లిపోయారని వాళ్లు వెళ్లిపోయాక చెప్పాడు. బాబూ వాళ్లతోనే వెళ్ళాడనుకుంది హైమ.

కాని, అందులో బాబుని వాళ్ళదగ్గిర ఉంచటంతో నిజంవేరని గ్రహించలేకపోయింది, అప్పుడు.

కృష్ణమూర్తికూడా వాళ్లలోనే కలిసిపోయాడా? తనే ఒంటరిదయిపోయిందా? కృష్ణమూర్తి ఎంత కఠినుడు?

హైమవతి వెక్కివెక్కి ఏడ్చింది. ఓదార్చేవాళ్లు లేక నీరుకట్టి కన్నీళ్లు ఎండిపోయాయి. కాలం బరువుగా నడిచింది.

సాయంత్రం కృష్ణమూర్తి ఆఫీసునించి తిరిగి వచ్చేసరికి హైమ మంచంమీద పడుకుని ఉంది. వంటమనిషి తోసుల పనిచేసుకుంటూ ఉంది. మధ్యాహ్నం కాఫీకూడా తీసుకోలేదు హైమ.

"హైమా!" అని పిలుస్తూ దగ్గిరికి వచ్చాడు కృష్ణమూర్తి. ఆప్యాయంగా నుదుటిమీద చెయ్యివేసి ముంగురులు సర్దాడు. చెయ్యి కాలింది. హైమవతి ఒళ్లు పేలిపోతున్నది!

కృష్ణమూర్తి కంగారు పడ్డాడు. వెంటనే వెళ్లి డాక్టర్ని తీసుకుని వచ్చాడు. ఇంజక్షనిచ్చి "మరేం ఫర్వాలేదు. చేపు ఉదయానికి తగ్గిపోతుంది. మానసికంగా దెబ్బ తగిలింది. ఆమె మనస్సుకి ఉద్రేకంకలగ నివ్వకండి" అన్నాడు డాక్టరు.

డాక్టర్ని సాగనంపి తిరిగి వచ్చాడు కృష్ణమూర్తి. కళ్లు మూసుకుని నిద్రపోతున్నది హైమవతి.

రాత్రి ఎనిమిది గంటలకు కళ్లు తెరిచింది హైమవతి. పక్కనే సోఫాలో కూర్చుని ఉన్న కృష్ణమూర్తి లేచి ఫ్లాస్కులో కాఫీ గ్లాసులో పోసి హైమవతిని మృదువుగా ఒళ్లో పడుకోబెట్టుకుని, కాఫీ తాగించాడు.

పక్క సరిచేసి జాగ్రత్తగా తిరిగి హైమవతిని పడుకోబెట్టాడు.

హైమవతి జాలిగా అతని కళ్లల్లోకి చూసింది. కృష్ణమూర్తి దిగులుగా చూశాడు.

"హైమా! ఏమిటిది?" అని గొణిగాడు, కృష్ణమూర్తి.

వాయిదాలమీద ట్రాన్సిస్టర్



రు. 320 - ల ఖరీదయే ప్రపంచ ప్రసిద్ధమైన "విండ్సర్ హీటాచి" 3 బాండ అఖిల ప్రపంచ సార్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలనెలా రు. 10/— ల వాయిదాల మీద పొందండి. ఇండియాలో ప్రతి గ్రామానికి, లోనుకు పంపబడును. వ్రాయండి:

SWISS TELEVISION CO. (A.P-10)
P.O. Box 1320, DELHI-6.

1968 లో మీ అదృష్టము

ఏదైన ఒక పుష్పం పేరున్ను, మీ చిరునామా యున్ను వ్రాసిన ఒక పోస్టుకార్డుమాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలలో వ్యాపారంలో లాభ నష్టములు, ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ, సంతానం, వివాహం, సౌఖ్యం, మొదలైన వివరములు, దుష్ట గ్రహ పీడ నలకు శాంతి విధానములతో పాటు రు. 1-25 పైసలకు ఎంపి లము. పోస్టేజి అదనం. ఒకసారి మాచిత్రం మీకే తెలియగలదు.



PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (A P W)
P B. No. 86, JULLUNDUR CITY

ప్రసిద్ధి చెందిన భారత్ వారి పేము కుర్చీలు ప్రతి ఇంటా, ఆఫీసులో అవ్వక ఉండవలసినవి.



శ్రీ జయభారతం అండ్ కం (రిజిస్టర్డు)
182, అర్. హెచ్. రోడ్డు, మద్రాసు-14.
ఆదివారాలు అమ్మకం ఉ. 8 గం నుంచి మ. 1 గం. వరకు.
అర్థరతో 50% అడ్వాన్సు అవ్వ వలసెను
ముఖ్యమైన అన్ని టౌన్లలోను మాక స్టాకిస్టులు కావలెను. ఉచిత కేటలాగుకు మీ అడ్రసు స్పష్టముగా వ్రాయండి.

"ఏమండీ! చెప్పండి. మీరు ఆ పని ఎందుకుచేశారు. బాబుని వాళ్లదగ్గిర ఎందుకు ఉంచారు? నన్నెందుకు మోసంచేశారు?" నీరసంగా గొణిగింది హైమ.

"ఇప్పుడు కాదు హైమా! నీ మనస్సుకి శ్రమ ఇవ్వకూడదన్నారు డాక్టరు. తరవాత మెల్లిగా చెబుతాను."

"కాదు. నా మనస్సు సరిగానే ఉంది. నేను బాగానే ఉన్నాను. ఇప్పుడే చెప్పండి."

కృష్ణమూర్తి నిట్టూర్చాడు.

"మీనాన్నని ఈమధ్య నువ్వు చూడలేదు. ఆయన నీమీద బెంగతో ఎంతో కృశించిపోయారు. నాలుగేళ్ళయినా నిండని బాబుని చూడాలని నువ్వు ఎంతగానో అదుర్దాపడుతున్నావే? నీ ప్రేమని అణచుకోలేక బాధపడుతున్నావే? ఇరవై ఏళ్లు నిన్ను పెంచి అల్లారుముద్దుగా చూసుకుని ఇంతదాన్ని చేసిన నీ తండ్రి నీకోసం ఎంతగా బాధపడతాడో నువ్వు గ్రహించలేవా? ఈ నాలుగేళ్ల అనుబంధమే నిన్ను ఇంతగా కట్టి పడ చేసింది. మరి, ఇరవై ఏళ్ల మమతానుబంధాన్ని, నువ్వు కఠినంగా తెంచాలనుకున్నా తెగేది కాదుగదా హైమా! నీ కర్తవ్యం కాదంటంలేదా?"

"నేను అర్థంచేసుకోగలను. కాని ఆ బంధం తెగిపోయింది. కావాలనే నాన్న నన్ను దూరం చేసుకున్నారు" అంది హైమ.

"పిచ్చిదానా! ఆ బంధం అంత తేలిగ్గా తెగేదా? అయినా మీనాన్నని, ఏనేరం చేశాడని అట్లా కక్షకట్టి సాధించావు? ఆయన్ని అర్థంచేసుకోవాలని నువ్వు ప్రయత్నించిందెక్కడ?"

"ఏమిటి మీరంటున్నది? నా కర్థం కావటం లేదు." అంది హైమ ఆందోళనపడుతూ.

"అవును. నాకూ ఆ సంగతి మొన్నటివరకూ తెలియదు. క్రిందటిసారి నేను అక్కడికి వెళ్లినప్పుడు మీ నాన్న ఆరోగ్యం సరిగాలేదు. బాబుని చూసుకునే ఆయన ఇంతకాలమయినా నెట్టుకువచ్చారు. అయినా నీమీద ఉన్న బెంగ ఆయన్ని కృంగదీయక మానలేదు. నీ కాఠిన్యం ఆయన్ని కాల్చివేసింది హైమా! ఆయన ఎంతో బాధపడ్డారు. ఎంతో ప్రయత్నంచేసి చివరికి ఆ నగ్న సత్యాన్ని నాకు చెప్పారు. చెప్పటమేకాదు బుజువులతో సహా చూపించారు. ఇందులో ఆయన తప్పు ఏమీలేదు. ఆయన నిరాధార అయిన నీ కన్నతల్లిని చేరదీయటమే నేరమని నువ్వు అనుకుంటే నీ అంత హృదయ కాఠిన్యం గల మనిషి మరొకరు ఉండరు."

"ఏమిటి మీరనేది?" పరుషంగా అంది హైమవతి.

"అవును. నీ మనసు బాధపడుతుందనీ, నువ్వు మానసికంగా దెబ్బతింటావనీ దాచిన ఆ సంగతి నిన్ను అంధకారంలోనే ఉంచింది. మీ అమ్మ రెండేళ్ల క్రితం చనిపోయినప్పుడు నీకు తన నగలపెట్టె ఇచ్చిందట! జ్ఞాపకం ఉందా?"

"అవును. దాన్ని ఇంతవరకూ తెరిచి చూడనేలేదు. అమ్మ జ్ఞాపకార్థం అలానే ఉంచాను."

"అందులో ఒక ఫోటో, మీ అమ్మ నీకు వ్రాసిన ఉత్తరమూ ఉన్నాయిట."

హైమ ఆశ్చర్యంగా చూసింది. హైమకోరికమీద ఆత్మ రాలోనించి నగిషీలు చెక్కిన ఆ నగలపెట్టె తీసుకువచ్చాడు కృష్ణమూర్తి.

ఆ పెట్టెలో కాగితం అడుగున వెతికి ఆ ఫోటో, ఉత్తరమూ తీశాడు.

"హైమా! ఇదుగో చూడు. నిన్ను పెంచిన తల్లి గొప్ప రచయిత్రేగాక, మహోన్నతమయిన వ్యక్తిత్వం గల వ్యక్తి. మీ నాన్న అబద్ధం చెప్పలేదు. ఆమె సంస్కారం గొప్పది. మీ నాన్నా, నిన్ను పెంచినతల్లీ, నిన్ను కన్నతల్లీ ఇందులో ఉన్నారు. ఈ ఉత్తరం చదువుకో. ఆమె దస్తూరీ నీకు తెలుసుకదా!" అని హైమకిచ్చాడు, ఆ ఫోటోనీ, ఉత్తరాన్నీ.

"మీ అమ్మని నువ్వెరుగుదువు. ఈమె నిన్ను కన్నతల్లి. ఈమెనే మీనాన్న చేరదీసింది, నీ ఆగ్రహానికి గురిఅయింది."

వణకుతూన్న చేతులతో ఆ ఫోటోని ప్రక్కనపెట్టి ఉత్తరం చదువుకుంది హైమవతి.

"తల్లీ! నేను ఎన్నో కథలు రచించాను. కానీ జీవితం కూడా కథలాగా ఉంటుందని నేను ఊహించలేకపోయాను. నాకు పిల్లలులేరు. ఒక రోజు నిన్ను తీసుకుని వచ్చి నాకు అందించారు మీ నాన్న. ఏమీ దాచకుండా అంతా నాకు చెప్పారు. మీనాన్నకి వాళ్ల బంధువులలో ఒకామెతో ఉన్న రహస్య సంబంధం వల్ల నువ్వు పుట్టావట! నాకు జాలికలిగింది. రచయిత్రిగా, ఉన్నత సంస్కారం గల వ్యక్తిగా నా కర్తవ్యమేమిటని ఆలోచించాను. వెంటనే ఆమెనుకూడా తీసుకురమ్మని నేను వారిని కోరాను. వారు ఆమెను తీసుకువచ్చారు. కొన్నాళ్లు ముగ్గురం కలసి మెలసి సంతోషంగా ఉన్నాము. దీనితోబాటు జతపరుస్తున్న ఫోటో మేము ఆ సమయంలో తీయించుకున్నదే.

కాని కొన్నాళ్లకి లోకులు ఆ సంగతి పసికట్టి, ఆమెను కాకుల్లా పేడించారు. ఆమె ఆ మాటలు పడలేక ఒకనాడు ఎవరికీ తెలియకుండా ఎక్కడికో వెళ్లిపోయింది.

ఆమె జాడ తెలుసుకునేందుకు మేము ఎంతో ప్రయత్నించాము. కాని మా ప్రయత్నాలు ఫలించలేదు.

కాని నాకు ఒక ఆశ ఉంది. నీ కన్నతల్లి ఆత్మహత్య చేసుకోలేదు. ఆమె అజ్ఞాతంగా ఎక్కడో ఉంది. ఎప్పటికయినా ఆమె తిరిగి కనబడుతుంది. నీకోసమయినా ఆమె చావుని తప్పించుకుని బ్రతుకుతుంది. ఆమెకి మనం తప్ప వేరే దిక్కులేదు. మనమే ఏనాటికయినా ఆమెని చేరదియ్యాలి.

ఇన్నాళ్ల తరవాత ఈ జబ్బు నన్ను ఆప్యాయతతో వచ్చి కౌగిలించుకుంది. నేను ఎన్నాళ్ళు ఇక బ్రతుకుతానో తెలియదు. అందుకే మీనాన్నని నేను ఒక కోరిక కోరాను. ఆయనా అంగీకరించారు. నీ శుభదినాన్నయినా నీ కన్న తల్లి తిరిగి వారికి తటస్థపడితే ఆమెను చేరదీస్తానని వారు నాకు వాగ్దానం చేశారు.

అంతకంటే నువ్వుమాత్రం ఏం కోరుకుంటావు తల్లీ! ఒక వయస్సు వచ్చిన తరవాత తండ్రి, తన కూతురుతోనయినా కొన్ని విషయాలు మాట్లాడటానికి సందేహిస్తాడు. సంకోచిస్తాడు. కేవలం ఆ ఉద్దేశ్యంతోనే నీకు ఆ నగ్నసత్యాన్ని నేను విడమరచి

వాయిదా చెల్లుబడులమీద ట్రాన్సిస్టర్

రు. 320/- ల ఖరీదయే ప్రపంచప్రసిద్ధమైన 3 బాండ, అఖిల ప్రపంచ పోరబుల్ "ఎస్కార్ట్" ట్రాన్సిస్టర్‌ను రు. 10/-ల నెలసరి వాయిదాలమీద పొందండి. ఇండియాలో ప్రతిచోటకు, గ్రామానికి పంపబడుతుంది. వ్రాయండి:

JAPAN AGENCIES (A.P.-10)
Post Box 1194, Delhi-6.

శుభవార్త

శరీరంలో ఏభాగంలోనైనా పేరేదైనా ఎన్నాళ్ళనుండి బాధపడుతున్నా, అచ్చిమొండి వ్యాధులకు నాడీప్రవీణులు డాక్టర్ N. S. రావుగారు తెలుపండి. మీ సమీప పట్టణపు క్యాంపు లేదీ కొరకు వ్రాయండి.

రావూస్ ప్రోడక్ట్స్,
హైదరాబాద్-4. ఫోన్: 38498

SWASTIK

చిత్రకళను తెలుగుభాషలోనే నేర్చుకోండి



స్థాపితం: 1957 ఫోన్ నెం: 82796.

మా విద్యార్థి G. V. కృష్ణారావు గారు, B.Sc.,B.E., దుర్గాపురం, విజయవాడ, ఇలా వ్రాయుచున్నారు :

"నేను మీ విద్యాలయమునందు చిత్రవిద్య నేర్చుకొనినందులకు మిగుల సంతసించుచున్నాను. మీరు పంపిన పాఠములన్నియు మిక్కిలి లేతికగా నుండి నేర్చుకొనుటకు చాల ఉత్సాహకరముగా నుండినవి."

మీరుకూడా ఇలాంటి చిత్రకళ విద్యను నేర్చుకొనుటకు యిష్టపడుచున్నారా? వివరములకు 40 పై. స్టాంపులు పంపండి.

SANTHANU'S CHITIRA VIDYALAYAM
C/o. Chitirakullan, Madras-2.

బాయిదాలమీద ట్రాన్సిస్టర్లు

పెలికేన్ పోర్టబుల్ 3 బాండ్లు, అఖిలభారతం 8 ట్రాన్సిస్టర్లు, ర 320/— ల అరీదుది నెం నరి రు. 10/— ల మలబి బాయిదాలమీద వ్రాయండి



ATLAS CO. (A.P.-22),
Box No. 1329, Delhi-6.

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్స్ అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు క్రూరమృగములనుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్ పిస్టల్ గలదు. తేలికైనది. ఇందునుండి వెలువడు విప్పు రవ్వలు తిమ్మను కాపాడును. ధర 50 ఇర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి. పి. పి. వారీలు రు. 2/50. లెదర్ కేస్ రు. 7/— అదనపుపాటు 100 కి రు. 5/—

Mis. GEMS ARTS (APW-15)
P. Box 1325 Delhi

ఉచితము

రికార్డు క్లబ్ మెంబర్లకు మూడు కోరిన లాంగ్ ప్లేయింగ్ రికార్డులు.

మ్యూజిక్ క్లబ్ మెంబర్లకు కలిప్సో రికార్డు ప్లేయరు లేక రికార్డులు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక గ్రామ ఫోను రికార్డు శ్రేణిలో చేరండి!!

ఇతర వివరములకు:

గౌరవ కార్యదర్శి,
ది మ్యూజెస్ (రిజిస్టర్డు),
కాకినాడ-1 కి వ్రాయండి.

చెప్పవలసి వచ్చింది. ఇంకేం చేయను? బాబు ఓపిక కూడాలేదు. నీకు సర్వతుభాలూ కలుగుగాక."

ఉత్తరం మూసి వణికిపోయే వేదిమలతో కృష్ణమూర్తి వంక చూసింది హైమవతి. కన్నీళ్లతో మొహమంతా తడిసిపోయింది.

హైమవతి శరీరం ఆకులాగా ఊగిపోయింది.

"హైమా! నిగ్రహించుకో! అంతా శుభంగా పరిణమిస్తుంది. నీకు జ్వరం పూర్తిగా తగ్గిపోగానే మనం వెళ్లి బాబుని, వాళ్లని ఇక్కడికి తీసుకు వద్దాము. నిన్నుచూసి వాళ్లు ఎంతో సంతోషిస్తారు. కొన్ని జీవితాలు ఇట్లా ఒడిదుడుకులకి లోనవుతాయి. అప్పుడు నిగ్రహం చూపిస్తే అంతా సర్దుకుంటుంది. ఏడవకు." అంటూ కృష్ణమూర్తి హైమవతిని ఓదార్చాడు. వసివిళ్ల అన్నట్టు పొదివిపట్టుకుని, మృదువుగా ముంగురులు సరిచేసి, నుదుటిమీద చేమట తుడిచాడు.

తాలూకా ఆఫీసులో గడియారం తొమ్మిదిగంటలు కొట్టింది.

కాసేపట్లోనే హైమ తిరిగి నిద్రలోకి జారుకుంది.

కృష్ణమూర్తి నిట్టూర్చాడు. 'అక్కా! అక్కా' అని గొణిగాడు. పాపం! అక్క జీవితం ఎట్లా తయారయింది! వయస్సులో, పొరపాటున కాలుజారిందనే నిర్దాక్షిణ్యంగా ఆమెని తన తల్లిదండ్రులే ఇంట్లోనుంచి వెళ్లగొట్టారు. బాధతో కన్నీళ్లతో ఆమె వెళ్లిపోవటం కృష్ణమూర్తి చూశాడు. కాని అప్పటికి అతను కుర్రవాడు. ఎంత చిన్నదయినా సరే, చిన్న పొరపాటు స్త్రీని ఎంత కష్టానికి గురిచేస్తుంది? ఇన్నాళ్లూ అక్క ఎక్కడెక్కడ, దిక్కులేనిదై, ఎన్ని కష్టాలు పడిందో?

తన కన్నతల్లి స్వయంగా నా సోదరి అని తెలిస్తే హైమవతి ఏమి అంటుందో? సంతోషిస్తుందా? ద్వేషంతో బుసలుకొడుతుందా?

ఏది ఏమయినా అక్క ఎంత భయంకర జీవితం గడిపింది? ఎప్పుడో, చిన్నప్పుడే, తన జ్ఞాపకాలలోనించి మాయమయిన అక్క అట్లా తిరిగి హేమకోసం హాస్పిటల్‌కి వచ్చి తనకి కనబడుతుందని తను ఊహించనయినా లేదు. తను సంతోషంతో ఏడ్చాడాడు! కాని హైమ మొండితనం వల్ల అట్లా జరిగిపోయింది. కాలమే ఆ సమస్యను పరిష్కరిస్తుందని మౌనం ధరించాడు తను. హైమ ధోరణే అటువంటిది మరి!

ఆ సంగతి వివరంగా చెప్పటానికి తనకి అవకాశం ఇవ్వనేలేదు. ఆనాడు పూజ్యురాలై, పసుపుకుంకుమలతో పరలోకం చేరుకున్నా, ఆ తల్లి, విశాలహృదయంతో అట్లా ప్రవర్తించి ఉండకపోతే, అక్కగతి ఏమయ్యేది? హైమవతి తనకు దక్కి ఉండేదికూడా కాదేమో?

ఆ సంగతి గ్రహించని హైమ ఎంతమొండిగా ప్రవర్తించింది! గ్రహించనయినాక ఎంతగా కుమిలిపోయింది!

జీవిత గతులు ఎంత విచిత్రంగా ఉంటాయి!

"కృష్ణమూర్తిగారూ! కృష్ణమూర్తిగారూ!" వీధి లోనుంచి ఎవరో పిలిచారు. కృష్ణమూర్తి బయటికి వచ్చాడు.

"ఎవరు?"

"కృష్ణమూర్తిగారు ఉన్నారండి?"

"నేనే కృష్ణమూర్తిని. రండి."

ఆ వ్యక్తి లోపలికి వచ్చాడు. అతని భుజంమీద బాబు కూర్చుని ఉన్నాడు. ఆ వ్యక్తి మొహమంతా చెమటలతో నిండి ఉంది.

కృష్ణమూర్తి ఉలిక్కిపడ్డాడు.

తండ్రిని చూసి బాబు కృష్ణమూర్తి చేతుల్లోకి దూకాడు.

"నాన్నా! నాన్నా! తాతయ్య చచ్చిపోయాడు. అమ్మమ్మా చచ్చిపోయింది."

కృష్ణమూర్తి ఆ వసివాడి మాటలు నమ్మలేక ఆ వ్యక్తివంక భయంగా ఆశ్చర్యంగా చూశాడు.

"అవును బాబూ! రాఘవయ్యగారు ఈ పొయంత్రం పోయారు. మొదలు పరికిన చెట్టులాగా పడిపోయిన ఆ తల్లి తిరిగి మళ్లీ ఊపిరి తీయలేదు. వసిబిడ్డ కంగారు పడతాడని నా వెంట తీసుకువచ్చాను. మీరు వెంటనే రావాలి."

తనమీద పిడుగుపడినట్టు కలవరపడు కృష్ణమూర్తి.

ఈ సంగతి హైమకి తెలిస్తే! ఎంత ప్రమాదం? అసలే వీరసంగా ఉంది హైమ. అపైన జ్వరంతో బాధపడుతూ ఉంది.

క్షణభంగురాలయిన ఈ జీవితాల్లో ఎన్నెన్ని అగాధాలు! ఎన్ని మలుపులు! సంతోషం, సుఖం, దుఃఖం, బాధ, కన్నీళ్లు, ఆనందబాష్పాలు కాక— మరి ఎన్నో కలిసిఉన్న ఈ మానవ జీవితాల్లో ఎన్ని మలుపులు అంతలోనే! మరి ఈ జీవులు రాగద్వేషాలతో, ఈర్ష్యాసూయలతో ఎంతగా పతమతమవుతాయి? తను సాధించే జీవన గతిని మనిషి అర్థంచేసుకునేటప్పటికే గడువు తీరిపోతుంది! మరి అదేనా జగన్నాటకానికి విధాత ఇచ్చే ట్రీట్‌మెంట్! అయినా, దాన్ని అర్థం చేసుకోవటానికి మానవమాత్రుడు ఎంతటివాడు? అతనికి ఉన్న శక్తి ఎంతటిది!

వంట మనిషిని నిద్రలేపి, తలుపు వేసుకోమనిచెప్పి ఊగిసలాడే హృదయంతో, తడబడే అడుగులతో బాబుని తీసుకుని ఆ వ్యక్తివెంట బయటికి నడిచాడు కృష్ణమూర్తి. ★

చిత్రం—కాటూరి కృష్ణమూర్తి (మాకిన్)